విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,శుక్రవారం 26, ఏప్రిల్ 2024

అట్టహాసంగా డా.మద్దిలేటి స్వామి నామినేషన్

విశాలాంధ్ర-డోన్: డోన్ నియోజకవర్గంలో ఇండియా కూటమి బలపరచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గార్లపాటి మద్దిలేటి స్వామి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మి నరసింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలోనూ నియంత రాక్షసపాలన నడుస్తుం దన్నారు. మతం పేరు మీద, కులం పేరు మీద రాజకీయాలు చేస్తున్నారని, ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీలపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. డోన్‌లో స్థానికుడు, ఉన్నత విద్యావంతుడు డా.గార్లపాటి మద్దులేటీస్వామి ని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ డోన్ మండల కార్యదర్శి పులిశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్, మండల అధ్యక్షులు కోయిలకొండ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నంద్యాల డీసీసీ ఉపాధ్యక్షులు యు.జనార్దన్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పి. జీవన్ బాబు, ఏఐటీయుసి నాయకులు అబ్బాస్, డిహెచ్‌పిఎస్ నాయకులు ప్రభాకర్, సీఐటీయూసీ నాయకులు, సీపీఐ చంద్రశేఖర్, రాఘవేంద్ర, విజయ్, రంగస్వామి, మనోజ్, మల్లెంపల్లి రంగస్వామి, ఎపదిన్నె రాజు,సురేంద్ర, అబ్బాస్, అన్వర్, బాలమద్దయ్య, లక్ష్మీదేవి. రామమోహన్,అశోక్, హరి, రహిమాన్, అక్బర్, అంజి, మాబు బాషా, మనోజ్ వెంకటేష్, కృష్ణమోహన్,నాగన్నలు పాల్గొన్నారు.

138వ మే డే వేడుకలు జయంప్రదం చేయండి

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు మండలంలోని సీపీఐ కార్యాలయంలో 138వ మే డే ను జయప్రదం చేయాలని జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పి.సుంకన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల హక్కుల పైన వ్యతిరేకత విధానంపై పోరాటాలు చేపడతామన్నారు. కేంద్రాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి కార్మికుల హక్కులపై పోరాటాల విధానాలు, దుర్మార్గంగా విరుచుకుపడి కార్మికులను ఇబ్బందిలకు గురి చేస్తున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా మోడీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మికుల హక్కుల సాధన కోసం సాధించుకున్న 44 కార్మికుల హక్కుల చట్టాలు నాలుగు కోర్సులుగా తీసుకొని వచ్చి సంగం పెట్టుకోకుండా వేతనాలు అడగకుండా హక్కులను హరిస్తున్నారని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్లను సైతం ఇరకాటంలో పెట్టారన్నారు.సమావేశంలో పట్టణ ఏఐటీయూసీ నాయకులు చాంద్‌బాషా,సీపీఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్, పట్టణ కార్యదర్శి అమ్మద్ హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు లల్లు, పుల్లయ్య, సిద్దయ్య, రాహుఫ్‌లు పాల్గొన్నారు.

కళాశాలలో చెలరేగిన మంటలు

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి ఈ విషయం తెలుసుకున్న కళాశాల సిబ్బంది వెనువెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి మంటలను అదుపులోకి తీసుకున్నారు ఎవరో ఆకతాయలు చేసిన ఈ పని వలన దాదాపుగా 3లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని కాలేజీ ప్రిన్సిపల్ రఘురామచార్యులు చెప్పారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-అవుకు: మన పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకుంటూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.వినోద్ కుమార్, డా. యమున, డా. నవీన్‌లు సూచించారు. అవుకులో గురువారం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం ఆధ్వర్యంలో మలేరియాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూల కుండీలు, పాత టైర్లు, రంగు డబ్బాలు,కొబ్బరి బోండాలు, వంటి వాటిలో వర్షపు నీరు చేరడంతోనే దోమలు వృద్ధి చెంది అవి కుట్టడంతో మలేరియా, చికెన్‌గున్యా, డెంగ్యు వంటి వ్యాధులు ప్రబలడం జరుగుతుందన్నారు. వాటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. దోమల కుట్టకుండా దోమతెరలు, వేపాకు పొగ వేసుకొని దోమలు కుట్టకుండాజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సంబంధిత వైద్యశాలలో రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా మలేరియా పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నామకరణలో టీడీపీ అభ్యర్థి బుడ్డా

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య నాయకుడు కొప్పరపు రవిప్రసాద్ -పద్మావతిల మనవరాలు నామకరణ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. వీరివెంట నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవి హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని నందవరంలో వెలిసిన చౌడేశ్వరి మాత హుండీ లెక్కింపులో దేవస్థానానికి రూ.17,73,769ల నగదు, 14.400 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి,అన్నదానం హుండీ ఆదాయం రూ.60,937 లు లభించినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి పి.హరిచంద్రరెడ్డి, ఏపీజి బ్యాంక్‌బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఊపందుకున్న ఉపాధి పనులు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ:మండలంలో వ్యవసాయ పనులు తగ్గడంతో ఉపాధి పనులు గ్రామాల్లో ఊపందుకున్నాయి. ప్రస్తుతం పంట కాలువలు, కుంటలో పూడికతీత పనులు చేస్తున్నారు. ఎండ అధికంగా ఉండడంతో పనుల సమయాన్ని అధికారులు మార్చారు. ఉదయం 6 నుండి 10:30 గంటల వరకు పనులు చేసేలా చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో పని ప్రదేశాల్లో కూలీల కోసం టెంట్ సదుపాయం, మంచినీరు, ప్రథమచికిత్సకు అవసరమైన కిట్లను అందుబాటులో ఉంచారు. మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలో రోజుకు 2800 మంది కూలీలు పనులకు వస్తున్నారని ఏపీఓ రవి ప్రకాష్ గురువారం వెల్లడించారు.

బనగానపల్లె అసెంబ్లీకి 42 నామినేషన్లు

విశాలాంధ్ర-బనగానపల్లె: బనగానపల్లె అసెంబ్లీకి సంబంధించి చివరి రోజు 20 నామినేషన్లు దాఖలు అయినట్లు బనగానపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు తెలిపారు. బనగానపల్లె అసెంబ్లీ పరిధికి మొత్తం 42 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-బనగానపల్లె : గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టుపట్టించిందని రాష్ట్రంలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలకల్పన జరగలేదుని బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్‌రెడ్డి మండిపడ్డారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం నిషేధం చేశాకే 2024 ఎన్నికల్లో ఓటు అడుగుతాని ప్రగల్భాలుపలికిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఏమొహం పెట్టుకొని ఓటు అడుగుతాడు అని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ చార్జీలు పెంచారు, కరెంట్ చార్జీలు ఏకంగా తొమ్మిది సార్లు వివిధ పేర్లు పెట్టి పెంచిన ఘనత జగన్ రెడ్డిది అన్నారు. అలాగే చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారు అని ఆరోపించారు. చెల్లికి న్యాయం చేయలేని వారు, ఇక ప్రజలకు ఏమి న్యాయం చేస్తారు అని ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ అసమర్ధ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. అలాగే చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ 6 పథకాలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్, టిడిపి నాయకుడు బొబ్బల రామ మద్దిలేటిరెడ్డి, అత్తర్ కలం ప్రజలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోగూర్ అర్థర్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-నందికొట్కూరు:నందికొట్కూరు కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోగూర్ ఆర్థర్ గురువారం కూటమి సభ్యులతో కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిట ర్నింగ్ అధికారి దాస్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ పట్టణంలోని బ్రహ్మంగారిమఠం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజవర్గ నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి శాంతి టాకీస్ మీదుగా స్థానిక పటేల్ సెంటర్‌కు చేరుకోవడం జరిగింది.

ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ పేదలసంక్షేమం కోసం ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాల అంశాలపై ప్రసంగించారు.నియోజవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న పదవీకాలంలో నియోజవర్గ అభివృద్ధికి పాటుపడ్డానని, నేడు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవడం జరిగిందన్నారు. గతం లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నన్ను అదే ఆశీర్వాదంతో పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధర్మారెడ్డి, ముడియాల రమణారెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, షరీఫ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, సిపిఎం పార్టీ నాయకులు నాగేశ్వరావు, భాస్కర్ రెడ్డి, పకీరు సాహెబ్,కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

నియోజకవర్గంలో చేరికలతో జోరు మీదున్న టీడీపీ

విశాలాంధ్ర-బనగానపల్లె:బనగానపల్లె తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో అవుకు మండలం సంగపట్నం నుంచి తప్పేట చిన్న రాముడు, గుర్రాల భాష, తప్పేట రాముడు, తప్పేట రాజు, పరదేశి కంబగిరి, తప్పేట రామసుబ్బయ్య, తప్పేట బాల ఓబులేషు, పరదేశి చిన్న కంబగిరి, తప్పేట చిన్న ఓబులేషు ఉమ్మడి రాముడు, బాలయ్య, నాగయ్య, సుధాకర్, అవుకు శ్రీను, నాగరాజు, అల్లిబిల్లి భాష, రమేష్, తప్పేట ఉగ్ర,సురేష్, షేక్ హుస్సేన్ భాషా, వెంకట్ పవన్, తప్పేట జస్వంత్, మల్లిక ఖలీల్ సహా 40 కుటుంబాలకు చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు , కొలిమిగుండ్ల మండలం కోరుమానుపల్లె గ్రామానికి చెందిన సుంకర సుదర్శన్ బాబు, సుంకర గోవిందు, సుంకర భజ గోవిందు, గణపరెడ్డి గురు పాలు, సుంకర చిన్న రమణ, సుంకర పెద్ద గోవిందు, సుంకర చిన్న గోవిందు, సుంకర పెద్ద రమణ, తదితర కుటుంబాలు, కోయిలకుంట్ల టిడిపి అధ్యక్షుడు అమ్మడాల మద్దిలేటి, మురళి, గుండయ్య ఆధ్వర్యంలో, వైసిపి సీనియర్ నాయకులు అన్నదాత మురళి, ఎరుకలి రమేష్, ఎరుకలి గిరీష్, ఎరుకలి వెంకటేశ్వర్లు, ఎరుకలి తిరుపాలు, తిమ్మయ్య, ఓబులేసు తదితర కుటుంబాలు వైసీపీ వీడి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. బీసీ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో విసుగు చెంది వైసీపీ ఎమ్మెల్యే మీద వ్యతిరేఖంతో, గ్రామాలు అభివృద్ధి చెందాలన్న, నిరుద్యోగం పోవాలన్నా చంద్రబాబు తోనే సాధ్యమని గ్రామాలకు గ్రామాలు వైసీపీ పాలన మీద తిరగబడుతున్నాయి, తెలుగుదేశం పార్టీలో వైసీపీ నుంచి చేరని రోజు లేదు, పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తానని, ఈ 20 రోజులు సమిష్టిగా పని చేసి, ఈ సైకో పాలనకు అంతం పలికి, బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్ర భవిష్యత్-వైసీపీ అభ్యర్థి శిల్పా

విశాలాంధ్ర-నంద్యాల: జగనన్నను గెలిపించుకుంటేనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందని వైసీపీ అభ్యర్థిశిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. భారీ జన సందోహం మధ్య పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజల ఆత్మీయ,ఆదరాభిమానాలు మధ్య సాదిక్ నగర్లో శిల్పా రవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయన స్వాగతం పలుకుతూ, విజయం వరించాలని ఆశీర్వదిస్తూ సాదిక్ నగర్ ప్రజలుబ్రహ్మరథం పట్టారు. వైసీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండు తాయని ఆయన పేర్కొన్నారు. గురువారం ఉదయం 29వవార్డు షాదిక్‌నగర్‌లో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వార్డు ఇంచార్జ్ జలీల్ భాషా ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో జరిగిన మేలును ఇంటింటా వివరిస్తూ, ప్రజారంజక పాలన కోసం మరలా వైసీపీని ఆదరించాలని అభ్యర్థించారు. వైసీపీ పాలనకు, గత టీడీపీ పాలనకు ప్రజలు బేదం తెలుసుకోవాలన్నారు. కూటమి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మే 13న జరగబోవు ఎన్నికలలో పోటీ చేయుచున్న వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిల ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయ్యాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు శ్రీధర్, పామ్ షావలి, నాయకులు రత్నబాబు చౌదరి,మహబూబ్ బాషా, చాంద్ బాషా, హుస్సేన్ బాషా, జాకీర్ తో పాటు వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల ఎంపీగా ఏం అభివృద్ధి చేశావ్ పోచన్నా-టీడీపీ ఎంపీ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల ఎంపీగా ఇదేళ్ళలో ఏం అభివృద్ధి చేసావని మళ్ళీ నిన్ను గెలిపించాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి నిలదీసారు. గురువారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాయలసీమ అభ్యున్నతికి తన తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాజీలేని పోరాటం చేస్తున్నారని, రైతులను మోసం చేసి అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్న మీరు కూడా బైరెడ్డి కుటుంబాన్ని విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని బైరెడ్డి శబరి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రానికి రెండు కళ్లలాంటివని, వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి నవరత్నాల పేరుతో జగన్మోహన్ రెడ్డి నవ మోసాలు చేశారని విమర్శించారు. మళ్ళీ జగన్ ప్రభుత్వం వస్తే రాష్ట్రాభివృద్ధి మరో 30 ఏళ్ళు వెనక్కు వెళ్లడమేనన్నారు. పాలనలో అనుభవం ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు సాగుతుందని బైరెడ్డి శబరి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతోందని, జగన్ పై ఎన్నో ఆశలుపెట్టుకున్న నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి లేక చెడు అలవాట్లకు బానిసై కుటుంబాలకు మానసిక వేదన కలిగిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ఈ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పబోతున్నారని ఆమె అన్నారు. నంద్యాల. ఎంపీతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు టీడీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీ అరాచక పాలనను సాగనంపుదాం - మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత

విశాలాంధ్ర-డోన్ : వైసీపీ అరాచక పాలనను సాగానంపుదామని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కామగానికుంట్ల, సోంపూరం, ఆవులదొడ్డి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైసీపీ అరాచకాలను వివరిస్తూ... టీడీపీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. కామాగానికుంట్లలో రొట్టెలు చేస్తూ ఆమె అందరిని అకర్శించారు.గ్రామాల్లో సుజాతమ్మ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాలలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు.

గతంలో నేను డోన్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డోన్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు.ఇప్పుడున్న మంత్రి రాజారెడ్డి తనేదో కొత్తగా చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. డోన్ పడానికి గాజుల ప్రాజెక్టు నుంచి త్రాగునీరు రైల్వే గేర్ల సమస్య నుంచి ఫ్లైఓవర్ నిర్మాణం చేసింది మేము కాదా అని ప్రశ్నించారు ఆయన ఏదో మాటలు చెప్పేంత మాత్రాన డోన్ నియోజకవర్గం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు రాజారెడ్డిని ఇంటికి పంపడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు ప్రజలు గమనించి మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వి. రామకృష్ణ,ఫణిరాజ్,మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, మాజీ ఎంపిపి శేషవని గౌడ్, రంజిత్,కామాగానికుంట్ల టీడీపీ నాయకులు వెంకట రామిరెడ్డి, వంశీ గౌడ్, మాధవ కృష్ణ గౌడ్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, సోంపురం నాయకులు లక్ష్మికాంత్ రెడ్డి, మధు రెడ్డిబాల గోకారి, బాబయ్య, మనోహర్, సుంకన్న, మద్దయ్య, వీరప్ప, రవి,ఆవులదొడ్డి మాజీ సర్పంచ్ ఆలా మోహన్ రెడ్డి, రాజు, గౌడ్, బిజెపి నాయకులు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి శిల్పాను గెలిపించుకుందాం..!

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : ఎన్నికల్లో శ్రీశైలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిలకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి భారీ మెజారిటీ తో ఆశీర్వదించాలని పట్టణంలో ఇస్లాం పేటలోని 79,80 బూతులలో గడప గడపకు ఎన్నికల ప్రచారం శ్రీశైలం నియోజవర్గ వైసీపీఅభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి సతీమణి భాగ్యలక్ష్మి, శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్ప కార్తీక్ రెడ్డి నిర్వహించారు. 22వ వార్డులో 56,57వ బూత్‌లో శంకర్, చాంద్‌బాష ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని మే 13న జరిగే ఎన్నికలలో మరొకసారి 2 ఓట్లను ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి శిల్పా చక్రపాణిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి కానుకగా ఇవ్వాలని వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలకు చెప్పడం జరిగింది. మున్సిపాలిటీలోని ఐదో వార్డుకు సంబంధించిన 80, 79 బూతులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోమిన్ ముస్తఫా, శివపురం నూర్ మొహమ్మద్, సయ్యద్ మీర్, రషీద్, అహ్మద్ రసూల్ , ఘాటి షఫీ, అప్సర్ అలీ, సలాం, మునలిమదుగు నబిసా, రఫీక్, షేర్ అలి, ఇబ్రహీం, జాహిద్,కరీం తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డు యువత టీడీపీలోకి

విశాలాంధ్ర - నంద్యాల :నంద్యాల నియోజకవర్గంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ ఎన్ఎండి ఫరూక్ సార్ కే" అంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నంద్యాల టిడిపి కార్యాలయంలో 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, శ్యాంసుందర్ గుప్తా ఆధ్వర్యంలో జయకర్, అమృత్, రమేష్, సురేంద్ర, చరణ్, సురేష్‌లతో పాటు దాదాపు 100 మంది యువత టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఫిరోజ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని, రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మొదటిసారి ఓటు వినియోగించుకునే 18 ఏళ్ల నిండిన యువత కోసం టీడీపీ తరఫున అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత బాధ్యతగా ఆలోచించి ఓటు వినియోగించుకోవాలని సూచించారు.

టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడులో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆపార్టీకి చెందిన పాలడైరీ ఆబిద్, మద్దిలేటి, నాగేళ్ల సుధీర్ బాబు, గౌండ ఇబ్రహీం, సాజిద్ అలీ, సెంట్రింగ్ మాభాషా తో పాటు 15 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి రాజన్న కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

నంద్యాల అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు మరొకసారి నా సహోదరుడు ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలని శిల్పారెడ్డి అన్నారు. గురువారం నంద్యాల మండలంలోని కానాలలో శిల్పారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామ నాయకులు శిల్పారెడ్డికి స్వాగతం పలికారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు ఏర్పాటు చేసి తమ సమస్యలు ఇక్కడే పరిష్కరించే విధంగా ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్ర కిషోర్‌కి మే 13న జరగనున్న ఎన్నికలలో కానాల నుండి భారీ మెజార్టీ అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా శిల్పా సేవసమితి ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని మంచి చేస్తున్న రవికి మరో అవకాశం ఇచ్చి నంద్యాలను మరింత అభివృద్ధికి దోహదపడాలన్నారు.విజయ శేఖర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి ఎం అనసూయమ్మ, ఎంపిటిసి జమురుద్దీన్, సిరిగిరి రంగారావు, సర్పంచ్ పిడి బావమ్మ, కానాల కాసిం, ఉదయ్ కుమార్ రెడ్డి ,పిడి ఉసేని, అబ్దుల్లాపురం ఫరుక్, మరియు గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి శిల్పా తరఫున నామినేషన్

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణంలో గురువారం 135- శ్రీశైలం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం నందు వైస్సార్సీపీ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి తరుపున కే. విజయ చౌదరి 4వ సెట్ నామినేషన్ దాఖలు చేసియున్నారు. వీరి వెంట బలరాం నాయక్, విజయ్, నాగరాజు, మారబోతుల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం- భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర-రుద్రవరం : రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న కేవలం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం మండలంలోని ముత్తలూరు, నరసాపురం ,తిప్పారెడ్డిపల్లి, టి లింగం దిన్నె, నాగులవరం, రుద్రవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . సందర్భంగా ఆమె ఆయా గ్రామాలలో రోడ్డు షో నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో వైయస్సార్సీపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అటు ప్రజలను ఇటు రైతులను దోచుకు తింటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటువంటి వారికి రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SYED MOHAMMED WARIS S/o NETIBOTTU SHAIK ABDUL RAZAK, H. No. 7-433, Nadigadda, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name SYED MOHAMMED WARIS (Old Name) to **NETIBOTTU SHAIK ABDUL VARIS** (New Name) and known as **NETIBOTTU SHAIK ABDUL VARIS.**

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు,శుక్రవారం 26, ఏప్రిల్ 2024

గెలుపు లాంఛనమే-టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

వేలాదిగా తరలివచ్చిన ప్రజలు..పసుపుమయమైన నగరం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : కర్నూలు ప్రజల స్పందన తన విజయం లాంఛనమేనని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు.గురువారం నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఆయన తన తండ్రి, మాజీ రాజ్యసభ సభ్యులు, బీజేపీ నేత టి.జి.వెంకటేష్‌తో పాటు నేతలందరితో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జనసేన ఇంచార్జి అర్షద్, బీజేపీ కన్వీనర్ సూర్యప్రకాష్, లోక్‌సత్తా పార్టీ నేత బ్రహ్మేశ్వర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ, టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కల్మూర చంద్రశేఖర్‌తో కలిసి టి.జి భరత్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేశారు.అనంతరం మీడియాతో టి.జి భరత్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించేందుకు ప్రజలు తరలిరావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐదేళ్ల పాటు ప్రజలు ఎన్నో ఇబ్బంది లు ఎదుర్కొన్నారన్నారు. మంచి చేసే నాయకుడిని, ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్న తపన ప్రజల్లో ఉందని తెలిపారు. స్వచ్ఛందంగా తరలివచ్చిన జన సునామీని చూస్తుంటే భారీ విజయం తథ్యమని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. కర్నూల్లో పదేళ్లుగా తాము పవర్‌లో లేకపోయినా ప్రజా సేవలో ఉన్నామని తెలిపారు. ఈ ఐదేళ్ల పాలనలో ఏ వీధికి వెళ్లినా సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. తెదేపా సూపర్ 6 పథకాలతో పాటు తన ఆరు గ్యారెంటీలను అమలు చేసి కర్నూలు ప్రజల కష్టాలు తీరుస్తానని భరత్ హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం అంటూ 2019లో గెలిచిన వైసీపీ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని వర్గాలను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అన్నీ గమనించిన ప్రజలు ఈసారి తమ పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముస్లింలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీజేపీతో టిడిపి కలసి ఉన్న ఐదేళ్ల కాలంలో రంజాన్ తోఫా, దుల్హన్ పథకం అందరికీ అందించినట్లు వివరించారు. ఈ ఐదేళ్లలో ముస్లింల కోసం ఈ సంక్షేమ పథకాలు ఎందుకు కొనసాగించలేదని ఆయన ప్రశ్నించారు. కులం పేరుతో ఓట్లు అడిగే వైసీపీని పక్కనపెట్టి ఎలా అభివృద్ధి చేస్తామో చెబుతూ ఓట్లు అడుగుతున్న మమ్మల్ని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు.తాను గెలిచిన తర్వాత ఐదేళ్లలో కర్నూలు ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానన్నారు.

టి.జి.భరత్ ర్యాలీకి కదిలొచ్చిన కార్యకర్తలు

పెద్ద మార్కెట్ నుండి కొండారెడ్డి బురుజు, జిల్లా కోర్టు, కొత్తపేట నాలుగు రోడ్లు, శ్రీలక్ష్మి స్కూల్ మున్సిపల్ ఆఫీసు సమీపం వరకు ర్యాలీ సాగింది. భారీ జన సందోహం మధ్య టి.జి.భరత్ చైతన్యరథం ఎక్కి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ప్రారంభం నుండి చివరిదాకా ప్రజలందరూ టి.జి భరత్ వెంటే ఉన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీకి తరలి వచ్చారు. టీజీ భరత్ దారి పొడవునా ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తూ ముందుకు సాగారు. నాయకులు, అభిమానులు ప్రధాన కూడళ్ల వద్ద గజమాలలు వేసి, టెంకాయలు కొట్టి టి.జి భరత్‌కు ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా కార్యకర్తలు, అభిమానులు నీరాజనాలు పలికారు. ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు ర్యాలీలో పాల్గొని టి.జి భరత్‌కు మద్దతు తెలిపారు.

ఈర్యాలీలో టి.జి.భరత్ కుమారుడు టి.జి విభు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ర్యాలీలో భాగంగా నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ర్యాలీలో టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, బీజేపీ కన్వీనర్ సూర్యప్రకాష్, కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, వార్డు ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జీలు, బూత్ ఇంచార్జీలు, టి.జి.అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

నాగలదిన్నె,గ్రామాల్లో బుట్టా రోడ్ షో

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : తమకు ఒక్కసారి అవకాశం ఇస్తే ఎమ్మిగనూరు అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్టారేణుక అన్నారు. గురువారం నందవరం మండలం గురుజాల, రాయచోటి, నాగలదిన్నె గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల నాయకులతో కలిసి ఎనికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి నాకు అవకాశం ఇవ్వండి. ఎమ్మిగనూరు నియోజవర్గాంలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి మీకు సేవలు చేసుకుంటానన్నారు.మే 13 న జరగబోయే ఎలక్షన్లలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు,ఎంపీ అభ్యర్థి అయిన బి.వైరామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ ప్రచారంలో బుట్టా శివ నీలకంఠ ,మండల అధ్యక్షులు బీఆర్ బసిరెడ్డి, శివారెడ్డి గౌడ్, కనకవీడు లక్ష్మి కాంత్ రెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు విరుపాక్షి రెడ్డి, ఆయా గ్రామ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కోసిగి నియోజకవర్గంలో రెండుసార్లు మాత్రమే ఎన్నికలు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : స్వాంత్ర్యం వచ్చిన తరువాత 1955 ,1962లో మాత్రమే ఎన్నికలు జరిగాయి. రెండుసార్లు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 1955లో కాంగ్రెస్ అభ్యర్థిగా టీజీ తిమ్మయ్యశెట్టి పోటీ చేయగా అయనపై పీఎస్పీ నుండి వీ రెడ్డి పోటీ చేయగా తిమ్మయ్యశెట్టి విజయం సాధించారు. 1962లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎస్ఎస్ రాజు బరిలో నిలువగా ఇండిపెండెంట్‌గా టీ రెడ్డి చేసి విజయం సాధించారు.

టీడీపీని వీడిన మాజీ ఎంపీటీసీ భాస్కర్

విశాలాంధ్ర-ఆలూరు:వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్య ర్థి విరుపాక్షి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీ లోకి మాజీ ఎంపిటిసి భాస్కర్ నాయుడు చేరారు. ఆలూరులో వాల్మీకి రాష్ట్ర అధ్యక్షుడిగానూ అప్పట్లో వైఎస్సార్ ఎంపీటీసీగా పనిచేసి తరువాత టిడిపిలో కొన్నేళ్లుగా ప్రజల కోసం నాయకుల కోసం కోసం పనిచేస్తున్న దానికి తగ్గట్టు ఫలితాన్ని ఇవ్వకుండా టీడీపీ నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనితత్వం గుర్తించ కుండా తెలుసుకోకుండా వ్యవహరిస్తున్నారని అందుకు నేను టిడిపి నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి ఆధ్వర్యంలో వైసీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ లోకి చేరిక అయిన వారు నాని. గిరి మధు బండారి రాజశేఖర్ బండారి రమణ సుధాకర్ బి నాగరాజు భాష వినోద్ నాగరాజు శివ రవి రామకృష్ణ సూరి ప్రసాద్ కోసం కృషి చేస్తామని తెలిపారు.

టీడీపీ అభ్యర్థిగా ఎన్.రాఘవేంద్రరెడ్డి నామినేషన్



విశాలాంధ్ర-మంత్రాలయం: మంత్రాలయం మార్పు కోసం మరియు అన్యాయాలు, అక్రమాలకు ముగింపుచెప్పడానికే గురువారం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కరెడ్డి ఎమ్మెల్సీ బిటి నాయుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం సమక్షంలో మంత్రాలయం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి నామినేషన్ వేశారు. మంత్రాలయం మొత్తం పసుపు మాయమైపోయింది. వేలాదిగా తెదేపా బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలగయ్య రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి కోసిగి మాజీ సర్పంచ్ మరియు పార్లమెంటు ఉపాధ్యక్షులు ముత్తు రెడ్డి , మాజీ డిసిసి నీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామి రెడ్డి , తెదేపా యువ నాయకులు రామకృష్ణరెడ్డి , దీపక్ తేజ తెలుగు యువత సతీష్ నాయుడు, సురేష్ నాయుడు,నవ యువ నాయకులు రాకేష్ రెడ్డి తోవి రామకృష్ణ పెద్దకడుబుర్ హనుమంత్ రెడ్డి గారు విజయ్ మరియు పెద్ద ఎత్తున మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి రామచంద్రయ్య గెలుపుకు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్‌లు గురువారం మండలంలోని పుచ్చకాయలమాడ, హోసూర్, అటికెల గుండు, దేవనబండ, తుగ్గలి మండల పరిధిలోని రాతన గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా హోసూర్ లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గం అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయకపోగా, ఎన్నికల సమయంలో మాత్రం తప్పుడు వాగ్దానాలతో ఓట్లు అడిగేందుకు వస్తున్నారని విమర్శించారు. ఇండియా కూటమి అభ్యర్థులను చట్టసభలకు పంపినట్లయితే నియోజకవర్గంలోని తుగ్గలి, మద్దికేర, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల లో మినీ రిజర్వాయర్లు ఏర్పాటుచేసి 60 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. పందికోన రిజర్వాయర్ కింద ఉన్న కుడి, ఎడమ కాలువల కింద పిల్ల కాలువలను ఏర్పాటుచేసి పూర్తిస్థాయిలో ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తామన్నారు. పత్తికొండ చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గా మార్చి పత్తికొండకు నిరంతరం తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 100 పడక ల స్థాయికి పెంచుతామన్నారు. పత్తికొండ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, బీసీ బాలికల వసతిగృహం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. ఇళ్ల స్థలాలు నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రామచంద్రయ్యను గెలిపించండి

ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి. రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ లను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల శేఖర్ ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని 6,7, వార్డులలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య, గుండు భాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ రామచంద్రయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలి

విశాలాంధ్ర-క్రిష్ణగిరి: ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ రామచంద్రయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని మండల కార్యదర్శి ఖలీల్‌బాషా, సహాయ కార్యదర్శి రవి మోహన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పులిచెర్ల, తాపలకొత్తూరు, బోయ బొంతిరాళ్ళ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్యకు కంకి కొడవలి గుర్తుపై, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్‌కు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్క ఓటు కదా అని నిర్లక్ష్యం చేయకండి ఒక్క ఓటుతోనే ఎన్నో సంచలన మార్పులు వచ్చాయని వారన్నారు. ప్రజల సమస్యలపై పోరాడే నాయకులకు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపాలని వారన్నారు. అసెంబ్లీలో మాట్లాడలేని నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తే ఎంతో నష్టపోయే ప్రమాదం ఉందని వారు స్పష్టంగా ఓటర్లకు వివరించారు. అని నిత్యం సమస్యల కోసం పరితపించే నాయకులు రామచంద్రయ్య అలాంటి వ్యక్తులను అసెంబ్లీకి వెళ్తే మన నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని వారన్నారు. మద్యానికి డబ్బుకు బిర్యాని కి అమ్ముడు పోయిఓట్లు అమ్ముకోవద్దని ఓటువిలువైనదని రాజ్యాంగ కల్పించినహక్కు అని వారు స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు కల్ల బొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి కుర్చీలో కూర్చొని పరిపాలనను గాలికి వదిలేస్తారని వారన్నారు. అందుకే కాంగ్రెస్,సీపీఐ, సిపిఎం (ఇండియా కూటమి) అభ్యర్థులనుగెలిపించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో కటార్ కొండ గ్రామ శాఖ కార్యదర్శి జి వెంకట రాముడు, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు దయ్యాల లక్ష్మన్న, నక్కీ హర్షవర్ధన్, హరిజన గోపాల్, పులిచెర్ల గ్రామ బోయ మద్దయ్య, మహిళా సమైక్య నాయకురాలు అనసూయమ్మ, నక్క మధు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: రానున్న ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గా ఎమ్మెల్యే అభ్యర్థి గాఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి ఎంపీ అభ్యర్థి గా రాంపులయ్య యాదవ్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, సీపీఐ కర్నూలు నగర కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డి కోరుతూ గురువారం మండల పరిధిలోని చెరుకులపాడు, బింగు దొడ్డి ,కసాపురం, కుసనపల్లె,గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి టికృష్ణ, చిన్నమాదులు, రాజు, రైతు సంఘం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిగా పీజీ రాంపుల్లయ్య యాదవ్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర బ్యూరో / జిల్లాపరిషత్తు : కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లక్కీటు పీజీ రాం పుల్లయ్య యాదవ్ నామినేషన్ వేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే బాబురావుతో కలిసి నామినేషన్ పత్రాలను జిల్లా రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ జిలాని భాష గారు నామినేషన్ వేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు తో కలిసి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ్ తేజకి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు బాబురావు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం కోసం పోరాడిన అని, ప్రాంతీయ పార్టీలతో అభివృద్ధి సాధ్యం కాదని ఒక జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ హయంలో శాశ్వత పనులు చేపట్టడం జరిగిందని ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, కర్మాగారాలు, బ్యాంకుల జాతీయకరణ, మొదలగు శాశ్వత పనులు ఒక కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగాయని ప్రాంతీయ పార్టీల చేతగాని తనానికి ఉదాహరణ పోలవరం ప్రాజెక్టు అని పోలవరం ప్రాజెక్టును తెలుగుదేశం కానీ వైసీపీ గానీ ఇంతవరకు పూర్తి కాలేదంటే వారి ప్రభుత్వాల అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి పీజీ రాం పుల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలలో మార్పు వచ్చిందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. అనంతరం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన తప్పిందని వైసీపీ పాలనలో కక్ష సాధింపులు, హత్యలు, ప్రశ్నించిన వారిపై దాడులు అధికమయ్యాయని వచ్చే ఎన్నికల్లో షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పీజీ నరసింహులు యాదవ్, పీజీ లోక్ నాథ్ యాదవ్, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ వారి న్యాయవాదులు పాల్గొన్నారు.

కర్నూలులో న్యాయ రాజధాని వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్ చెప్పారు. ఇంటింటికి కార్యక్రమం లో భాగంగా గురువారం నగరంలోని 9వవార్డు శంకర్ బూంది ఏఎండి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్ రెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ కర్నూలు న్యాయ రాజధానిగా ఉండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయకేతనం



విశాలాంధ్ర-కర్నూలు సిటీ: జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కర్నూలు శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారని కళాశాలలఎ.జి.ఎం. మురళీ కృష్ణ, డీన్‌లు సరళ, బాలాజీలు తెలిపారు. గురువారం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకుఅభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలిండియా స్థాయిలో వివిధ కేటగిరీలలో తమ విద్యార్థులు. కె. హర్షవర్ధన్ 180వ ర్యాంకు, ఎస్.యోగీశ్వర్ 308వ ర్యాంకు, డి. నోయల్ తనయ్ 399వ ర్యాంకు, పి.ప్రనీత్ రెడ్డి 486వ ర్యాంకు వంటి ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారని వారు తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరంలో తమ విద్యార్థులు 195 మంది జె.యి.యి. అడ్వాన్సిడ్కి అర్హత సాధించారని, గత ఏడాదికి, ఈ ఏడాదికి ఫలితాలు మెరుగుపడినట్లు ఎ.జి.ఎం. మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీ చైతన్య సరైన ఎంపికని నిరూపితమవుతున్నట్లు తెలిపారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించడంతో పాటు రాబోయే నీట్, అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు: ఒంగోలులో బుధవారం నుంచి బొంబాయికి అక్రమంగా గ్రానైట్ స్లాబ్‌ను రవాణా చేస్తున్న లారీని సీల్ చేసి లారీని ఓర్వకల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడంజరిగిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు. అలాగే అక్రమంగా మెటల్ రవాణా చేస్తున్న టిప్పరును ఫీల్ చేసి టిప్పర్ తమ్మరాజుపల్లె నుంచి వస్తుందని టిప్పరు పాణ్యం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈతనిఖీలో విజిలెన్స్ ఏడీ బైరాగి నాయుడు రాయల్టీ ఇన్స్పెక్టర్ వరహరి సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు..తాగునీటి సమస్యకు కృషి చేస్తా -వైసీపీ అభ్యర్థి బి.విరుపాక్షి

విశాలాంధ్రు-హొళగుంద: మండలంలో అధ్వానంగా ఉన్న హొలాగుందా వయా హెబ్బటం రోడ్డు తో పాటు గ్రామీణ ప్రాంతాల రోడ్ల మరమ్మతుకు కృషి చేస్తానని మండలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూస్తానని ఆలూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి బి.విరుపాక్షి అన్నారు ఈ బీసీ కాలనీలో వైకాపా పార్టీకి ఎస్డిపిఐ పార్టీ మద్దతు ఇచ్చిన సందర్భంగా గురువారం భారీ సమావేశం జరిగింది సమావేశానికి ఎస్డిపిఐ అధ్యక్షుడు ఎఫ్ అమీద్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆలూరు అసెంబ్లీ బి విరుపాక్షి మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు త్రాగునీటి సమస్య అధికంగా ఉన్నదని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత, మహిళా డాక్టర్, ఈదుగా గోడ నిర్మాణం, డ్రైనేజ్ నిర్మాణం, ఈ బీసీ కాలనీలో కొత్త మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తానని అన్నారు మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ముస్లిం సోదరులు ప్రజలు భారీ మద్దతు ప్రకటిస్తున్నారని అలాగే తనను ఆలూరు అసెంబ్లీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ముస్లింలపై కపట ప్రేమ చూపిస్తున్నాడని ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిం సోదరులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే కేంద్ర హోమ్ శాఖ మంత్రి రద్దు చేస్తానని ప్రకటించిన చంద్రబాబు కిమ్మనకుండా ఉన్నాడని ఇదేనా చంద్రబాబుకు మైనార్టీలపై ఉన్న ప్రేమ అని ప్రశ్నించారు వైఎస్ జగన్ ముస్లిం సోదరులకు 6 ఎమ్మెల్యే స్థానాలు రాజ్యసభ స్థానాలు ఎమ్మెల్సీ స్థానాలు కల్పించి చట్టసభల్లో ప్రాధాన్యత ఇచ్చిన ఘనుడని కొనియాడారు రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నిరంతరంగా సంక్షేమ పథకాలు అందించారని స్పష్టం చేశారు క హొలగుంద లో నెలకొన్న సమస్యలను తీర్చాలంటూ ఎస్డిపిఐ మరియు ముస్లిం మైనారిటీ గ్రామ పెద్దలు ఫక్రురుద్దీన్ సాబ్, అల్లా బకాష్, అమీద్, సుభాన్ ఆలూరు అసెంబ్లీ వైకాపా అభ్యర్థి విరుపాక్షి కి విజ్ఞాపన పత్రాన్ని అందించారు సమావేశంలో మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా సీనియర్ వైకాపా నాయకులు బి శ్రీరాములు, వైకుంఠ మల్లికార్జున, మొలగవల్లి శశికళ, కురువ కృష్ణమోహన్, గజ్జెహల్లి సిద్ధప్ప, కోయిల తోట శేషప్ప, ఈసా, అనుమప్ప, పంప, హనీఫ్, సౌదీ భాష, ఎస్ డి పి ఐ నాయకులు హమీద్, సుభాన్, అబ్దుల్ రెహమాన్, సైపుల్ల ఎస్ డి పి ఐ, వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు టిడిపి నాయకులు పెద్ద హరివాణం హబీబుల్లా, హెచ్ గోపాల్ రెడ్డి, హెచ్ సుధాకర్ రెడ్డి టిడిపిని వీడి వైకాపాటిలో చేరినందుకు ఆలూర్ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి బి విరుపాక్షి వైకాపా పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

సంక్షేమాభివృద్ధి కావాలంటే మళ్లీ వైయస్ జగన్ రావాలి

విశాలాంధ్ర-కోడుమూరు : పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం, గ్రామాల్లో అభివృద్ధి కావాలంటే మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోడుమూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ భార్య డాక్టర్ స్టెల్లా సతీష్ అన్నారు.గురువారం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి డాక్టర్ స్టెల్లా సతీష్ వైసిపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పట్టణంలోని స్థానిక ఆయా వార్డులో జడ్పిటిసి రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. 14,15,16,17 వార్డులలోని కుమ్మరి వీధి,కల్లుపెంట వీధి,ఆకుల వీధి,బుడదలగేరి, మారమ్మ గుడి వీధి, బీసీ కాలనీ, గిడ్డయ్య కట్ట గిరి,మునిమంద వీధి తదితర కాలనీలలో వారంతా ఇంటింటికి తిరుగుతూ కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బివై రామయ్య,కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ లకు మద్దతిచ్చి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని మహిళలు, వృద్ధులను అభ్యర్థించారు.

కర్నూలు పార్లమెంట్‌కు 28 నామినేషన్‌లు

జిల్లాలో ఏడు అసెంబ్లీలకు 155 నామినేషన్‌లు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : జిల్లాలో ఈనెల 18 నుండి గురువారం వరకు కర్నూలు పార్లమెంట్‌తోపాటు ఏడు నియోజకవర్గాలకు వివిధ పార్టీలతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. గురువారం చివరి రోజు కావడంతో నామినేషన్‌లు వెల్లువెత్తాయి. కర్నూలు పార్లమెంట్‌కు టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్‌తోపాటు పాటు వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 28 నామినేషన్‌లు వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి సృజన తెలిపారు. కర్నూలు-40, పాణ్యం-23, అదోని-15,పత్తికొండ-14, కోడుమూరు-20, ఆలూరు-15, ఎమ్మిగనూరు 15, మంత్రాలయం 13 నామినేషన్‌లు వచ్చినట్లు తెలిపారు.

నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి

విశాలాంధ్ర-మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఇండియన్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థిగా కోసిగి మండలానికి చెందిన మురళీకృష్ణ దొర సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్‌లతో కలిసి గురువారం మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 26, ఏప్రిల్ 2024

నారాయణ విద్యార్థి విద్యార్థులు జేఈఈ మెయిన్ ప్రభంజనం

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు నారాయణ విద్యార్థి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యా సంస్థల యజమాన్యం తెలిపింది కర్నూల్ నారాయణ కళాశాలలో నుండి షాహెద్ అలీ ఖాన్ 99.93 పర్సంటేజ్ తో 12 24 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ మరియు కేటగిరి నందు 1 41. బి వేదావాస్ 99.92% 14 41 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ పి సాకేత్ సాయి మణికంఠ 99.71% 46 52 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు కేటగిరి నందు 628 ఎన్ 99.62% 62 31 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ ఆర్ సాయి అభినయ్ 99.49% ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ మరియు కేటగిరి నందు 17 72 ఏం 99.33% పదివేల731 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ మరియు కేటగిరి నందు 24 45 జి సర్వీసింగ్ 99.31% ర్యాంక్ మరియు క్యాటగిరి నందు 20052 ఎం తను సాయి 99.16% 13 432 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ మరియు క్యాటగిరి నందు 32 .0 7 టి ప్రణీత 99.10% మరియు క్యాటగిరి నందు 34 51 టీ సాయి నిఖిల్ రెడ్డి 98% 15 82 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకు మరియు కేటగిరి నందు 27 19 ఎస్ ఎండి ట్రాఫిక్ తరీర్ 98.82 పర్సెంటేజ్ 18 846 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ ఎం రోహిత్ రెడ్డి 98.53% 23230 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్, జి. త్రిష98.50 పర్సెంటేజ్ తో 23 750 ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంక్ మరియు కేటగిరి నందు 138 ర్యాంకులు వచ్చాయి ఆల్ ఇండియా ఓపెన్ ర్యాంకులో ఐదేళ్ల లోపు 3, మరియు 10,000 లోపు ఐదు మరియు 20 వేల లోపు 11 మరియు 30 వేల లోపు 15 మరియు 40 లోపు 20 మరియు 50 లోపు 26 మరియు 60,000 లోపు 30 ర్యాంకులు వచ్చాయి అయితే కాక దీంతోపాటు వివిధ కేటగిరి నందు జి త్రిష 138 షా హేద్ హాలీ ఖాన్, 141, జి సరియాజిత్ 252 కే పవన్ కుమార్ 456 మణికంఠ 628 కే వైష్ణవి 925 ర్యాంకులు వచ్చాయి ఈ కార్యక్రమంలో కళాశాల డీజే గోవర్ధన్ రెడ్డి దీనిలో ఆంజనేయ రెడ్డి విశ్వనాథ్ రెడ్డి నరసింహారావు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి విజయమోహన్ పి సుజాత జయరాం రెడ్డి సుధాకర్ రెడ్డి సాంబశివరెడ్డి సూర్యకుమారి అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ జెండా ఎగరేయడమే మా లక్ష్యం

వైసీపీ యూత్ జనరల్ సెక్రెటరీ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-నంద్యాల: రాబోయే ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగిస్తుందన్న సంకేతాల నేపథ్యంలో నంద్యాలలో టిడిపిలోకి భారీగా వలసల పరంపర కొనసాగుతోంది. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి,అడ్వకేట్ రామచంద్ర రావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు, రాయలసీమ రీజినల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ కాపు సేవా సమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి, వైసీపీ నంద్యాల టౌన్ యూత్ జనరల్ సెక్రటరీ, బలిజ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ తోపాటు 200 మంది గురువారం వైసీపీని వీడి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దండే దస్తగిరి గారు దాదాపు 20 సంవత్సరాల నుంచి శిల్పా కుటుంబానికి విధేయుడుగా ఉంటూ వారు చేసే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం జరిగిందని, అలాగే వారి కుమారుడు దండే వెంకట నరేష్ కూడా వైసిపి లో యూత్ జనరల్ సెక్రటరీగా చాలా క్రియాశీలకంగా పని చేయడం జరిగిందని, అయినా శిల్పా కుటుంబం వారిని విస్మరించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అసహనానికి లోనైన వారు ఈరోజు వైసీపీని వీడి పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం శుభ పరిణామమన్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని చంద్రబాబును సీఎంగా చేసుకోవాలని ప్రజల్ని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిలకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏ వి ఆర్ ప్రసాద్, రాజారాం, ఎల్ఐసి రామయ్య , వుసులూరు పుల్లయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, సూలం శ్రీనివాసులు (బుజ్జి) , నూనెపల్లె విగ్నేష్ , జనసేన నాయకులు సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయండి ఏఐటీయూసీ పిలుపు

విశాలాంధ్ర- నంద్యాల అర్బన్ : 138వ మే డేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనేనినాదంతో నంద్యాల జిల్లా సీపీఐ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు మేడేని పురస్కరించుకొని కార్యాలయంలో సి

ఐటియు నాయకులు కరపత్రాలు విడుదల చేశారు ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఘురామమూర్తి, పి. సుంకయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులపై అనుసరిస్తున్న 44 చట్టాలను నాలుగు నల్ల చట్టాలుగా మార్చి కార్మికులను అణచివేయాలని చూడడం తగదన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి మోడీకి వత్తాసు పలకడం ఇది సరికాదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. కార్మికులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి 138వ మే డే ను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు .అలాగే వామపక్ష ఇండియా కూటమిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు మతతత్వ పార్టీలను బెదరగొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి .శివ బాలకృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు కే. ప్రసాద్ ఎఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి. శ్రీనివాసులు, బి . శ్రీనివాసులు ఆటో యూనియన్ నాయకులు రమేష్, ఆనంద్, సుభాష్, మున్సిపల్ యూనియన్ నాయకులు రంజిత్, మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ ,పబ్లిక్ టాయిలెట్ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుంది

విశాలాంధ్ర-కృష్ణగిరి : జగన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే వైసీపీని గెలిపి స్తాయని మరల అధికారంలోకి వైసీపీ ప్రభుత్వమే వస్తుందని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జడ్పిటిసి కెఈ సుభాషిని అన్నా

రు. బుధవారం మండల పరిధిలోని ఆగవేలి, సంగాల గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్లగా భావించే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తప్పకుండా ప్రజలు ఆశీర్వదిస్తారని మరల అధికారంలో వచ్చేది జగన్ ప్రభుత్వమేనని వారన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఐదు సంవత్సరాల కాలంలో కుల మత బేదం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందించారని వారన్నారు. సంక్షేమ పథకాలే వైయస్సార్ పార్టీని గెలిపిస్తాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపి పార్టీని ఎవరు నమ్మే పరిస్థితి లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్ బి వెంకట్రాముడు, సర్పంచ్ ,మధుసూదన్ నాయుడు, జయరాం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తెలుగు వెంకటేశ్వర్లు, నరసింహుడు, మాధవరావు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు-ప్రగతికి మలుపు

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని 2 వార్డు గుర్రం పేట , తెలుగుపేట నందు గురువారం సాయంత్రం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలువు కోసం సతీమణి బుడ్డా శైలజ ప్ర

చారం నిర్వహించారు. టీడీపీ గెలుపు ప్రగతికి మలుపు అని టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ జగన్ అరాచకాలు విధ్వంసాలు తొలిగి పోవాలంటే తెలుగు దేశం ప్రభుత్వం రావాలన్నారు.అందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. శ్రీశైలం నియోజకవర్గం అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి ని గెలిపించుటకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని బుడ్డా సతీమణి బుడ్డా శైలజ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీలు అన్నారపు సీతమ్మ, ఎల్లాల కృష్ణుడు, చంద్రా సీతాలక్ష్మమ్మ, మాజీ సర్పంచు కలాం, టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, మండ్ల శంకర్‌రెడ్డి, రాఘవరెడ్డి,గొల్ల ఆంజనేయులు, జనసేన నాయకులు షాలు, శీను, నాగరాజు నాయక్, రాము, జనార్దన్, శ్రీరెడ్డి శ్రీనివాసరెడ్డి, గౌడు, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గానికి 32నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ నియోజక వర్గానికి సంబంధించి 21 మంది అభ్యర్థులు 32 సేట్లు నామినేషన్ దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. టీడీపీ అభ్యర్థిగా భూమా అఖిలప్రియ, వైసీపీ అభ్యర్థిగా గంగుల నాని, కాంగ్రెస్ అభ్యర్థిగా హుస్సేన్ భాష, బహుజన సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా వరికుటి హన్నమ్మ, సమాజ్ వాది పార్టీ అభ్యర్థిగా ఈవనగండ్ల శ్రీనివాసులు తో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా మరికొంత మంది నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

వాలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు, ఉయ్యాలవాడ గ్రామాలకు చెందిన 14 మంది వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రఘురాం కు అందజేశారు. వాలంటీర్లు ఝాన్సీరాణి, గురులక్ష్మి, శ్రీదేవి, పవన్, కుళ్లాయప్ప, రేవంత్, ప్రవీణ్, ఓబులేసు, వసంతకుమార్‌తో పాటు మరో నలుగురు రాజీనామాలు చేశారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతోనే రాజీనామాలు చేశామని వారు ఆయా గ్రామ సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు జయరామిరెడ్డి, రాజశేఖర్ బాబులకు రాతపూర్వకంగా సమర్పించారని ఎంపీడీవో వెల్లడించారు.

పెళ్లి మహోత్సవంలో శిల్పా కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర -ఆత్మకురు రూరల్: శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణం ఎల్.వి కళ్యాణ మండపం- 9టీవీ విలేఖరి చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు కే.శే. ప్రభాకర్ పెరుమాళ్ళ సులోచనమ్మ కుమారుని పెళ్లి మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన శ్రీశైలం నియోజవర్గ నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ రైల్వే స్టేషన్‌లో రైళ్లు ఆగవంటా..!
ఎలాంటి ప్రయాణ సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర - చిప్పగిరి: గ్రామానికి ఆనుకొని రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ ఏ ఒక్క రైలు మాత్రం ఆ ఆ రైల్వే స్టేషన్ లో ఆగకపోవడంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని నంచర్ల గ్రామం నందు మల్లప్ప గేట్ రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ ఏ ఒక్క రైలు ఆగకపోవడంతో నంచర్ల గ్రామస్తులు ఏమి చేయలేని దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. నంచర్ల గ్రామం నందు ఎన్నో సంవత్సరాలుగా మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ నందు ఇంతకు మునుపు దాదాపు ఉదయము సాయంత్రము మూడు రైళ్లు చొప్పున నిలబడి వెళ్లేవన్నారు. అయితే ఈ మధ్యనే మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ ను కొత్త హంగులతో కోట్లు రూపాయలతో నాలుగు లైన్లు ను ఏర్పాటు చేయడం జరిగింది. కోట్లు ఖర్చు చేసి రైల్వే స్టేషన్ నిర్మించినప్పటికీ మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ కు ఫ్లాట్ ఫారం నిర్మించకపోవడంతో గ్రామస్తుల ఆశలపై నీళు చల్లినట్లు అయిందన్నారు. అయితే గుంతకల్లు నుండి మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ మీదుగా డ్రోణాచలం, హైదరాబాదుకు, గుంటూరు విజయవాడ కు మరియు ఇటు బెంగళూరు హుబ్లీ రైళ్లు వెళ్తు ఉన్నప్పటికీ మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ నందు మాత్రం ఒక రైలు కూడా నిలబడకపోవడంతో గ్రామస్తులు నిరాశకు గురి అవుతున్నారు. నంచర్ల

గ్రామానికి ఎలాంటి రోడ్డు బస్సు సౌకర్యం కూడా లేకపోవడంతో రైలు పైనే ఆధారపడిన గ్రామస్తులు, ఆ రైలు కూడా రైల్వే స్టేషన్ నందు ఆగక పోవడం వల్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు గ్రామ పెద్దలు మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ నందు కొన్ని రైళ్లు నిలపాలని రైల్వే ఉన్నత అధికారులకు వినత పత్రాల ద్వారా తెలియజేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు ప్రయాణం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా సంబంధిత రైల్వే ఉన్నత అధికారులు స్పందించి మల్లప్ప గేటు రైల్వే స్టేషన్ నందు రైలు ఆగేందుకు చర్యలు చేపట్టాలని నంచర్ల గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

చిన్నహెూతూరు గులాబీమయం-సంబరానంటిన వసంతోత్సవం

కన్నుల పండువగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణోత్సవం
ముగిసిన సిద్ధ రామేశ్వర స్వామి ఉత్సవాలు

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోని చిన్నహెూటూరు గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం చిన్న హెూతూరు గ్రామం గులాబీ మాయంతో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని కనులు పండగ నిర్వహించారు. పెళ్లి కుమార్తె పార్వతి దేవిని పరమేశ్వరుడికి అప్పగించే కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు నిర్వహించడం విశేషం. పార్వతి దేవిఅలిగి వెళ్లిపోగా బుజ్జగించి తీసుకురావడానికి వెళ్లిన వారి పైన దేవి వర్గీయులు ఉండ్రాళ్ళను విసిరారు. వారిపై నీళ్ళు చల్లి శాంతింపచేసి మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

తన్నుల కోసం ఎగబడ్డ భక్తులు

ఉత్సవాల్లో భాగంగా తన్నుల కోసం ఆలయం బయట గ్రామస్తులు, భక్తులు, పెద్దలు నిరీక్షించారు. వంశపారపర్యంగా నిర్వహిస్తున్న ఈ తన్నుల సేవా కార్యక్రమాన్ని చిన్నహెూతూరు గ్రామానికి చెందిన కుమారస్వామి ఆలయంలో నుంచి త్రిశూలం చేతబట్టి, తలపైన పాత్రను పెట్టుకుని వేగంగా పరుగులు తీసుకుంటూ శంభో శంకర అంటూ కనపడిన వారందరినీ కాలితో తన్నారు. ఈతన్నుల కోసం భక్తులు ఎగబడ్డారు.ఏటాజరిగే ఉత్సవాల్లో భాగంగా తన్నుల సేవను నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది. స్వామివారు ఎవరినైతే కాలితో తంతారో వారు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం.

ఊరంతా గులాబీమయం

కొన్నేళ్ల క్రితమే గ్రామంలో శ్రీసిద్ధ రామేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ముగింపు సందర్భంగా వసంతోత్సవం కోసం 5 చోట్ల గుంతలు ఏర్పాటు చేశారు.ఈగుంతలలో గులాబీరంగు నీటిని ప్రత్యేకంగా కలిపి బిందెల్లో దేవాలయానికి మేళాతాళాలతో తీసుకువచ్చి స్వామికి నైవేద్యంగా గులాబీరంగు బిందెలు సమర్పించారు. పూజలు చేసిన అనంతరం ఆబిందెలు బయటకు తీసుకువచ్చి ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. దీంతో వసంతోత్సవం మొదలైంది. చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు గులాబీ రంగు నీటిని చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా గ్రామం గులాబీ రంగు మాయంగా మారింది. అనంతరం ఉత్సవ మూర్తులను నందికోలు సేవతో గ్రామ వీధుల్లో తిరిగి దేవాలయానికి చేర్చారు. దీంతో ఉత్సవాలు ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు మంజునాథ్ గౌడ్, రిటైర్డ్ విఆర్ఓ వీరభద్రగౌడ్, సర్పంచ్ హరికృష్ణ, ఎంపీటీసీ మౌనిక, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, మాజీ సర్పంచ్ వరదరాజులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాల ముఠా లీడర్ ఎంపీ పోచానే-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాల పార్లమెంట్ పరిధిలో మీ ఎంపీ పోచా ఎలాంటోడు అని ఎవరినైనా అడిగితే నాసిరకం విత్తనాల ముఠా లీడర్ అని రైతులే అంటున్నారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్నికల కార్యాలయంలో గురువారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా బాధిత రైతుల సమక్షంలో విలేకరులతో బైరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పోచా బ్రహ్మానందరెడ్డి నాసిరకం విత్తనాలు రైతులకు అంటగట్టి తీవ్రంగా నష్టపుచ్చితే బాధితులకు న్యాయం చేసేందుకు పంచాయతీ తానే చేసి పోచాతో రైతులకు నష్టపరిహారం చెల్లించేలా చేసానన్నారు. ఎంపీ సొంత మండలం ఉయ్యాలవాడ అని, ఆయనకు పరిశ్రమలున్న నంద్యాల మండలం చాబోలు, దొర్నిపాడు మండలం చాకరాజువేముల తదితర గ్రామాల్లో నీ భాధిత రైతులతో ఈ రోజు విలేకరుల సమావేశం పెట్టానని, కనీసం ఆ రైతుల గోడు వినయ్య పోచా అంటూ బైరెడ్డి బాధితులతో వారి ఆవేదనను వినిపించారు. ఇలాంటి ఎంపీ మాకు ఒద్దు పోచాకు

ఓట్లు వేయవద్దని నీ భాధిత రైతులే తోటి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నా ఇంకా నీలో మార్పు లేదేమయ్య అన్నారు. నీకు వ్యసాయ శాస్త్రవేత్తగా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, పాలకమండలి పదవి ఇచ్చి గౌరవం కల్పించిన నంద్యాల ప్రాంతీయ పరిశోధన స్థానాన్ని సర్వనాశనం చేసేందుకు నీకు మనస్సు ఎలా వచ్చింది పోచా అని బైరెడ్డి నిలదీశారు. 110 ఏళ్ల సుదీర్ఘ కాలం నంద్యాలకే కాకుండా దేశ, విదేశాలలో నాణ్యమైన విత్తనాలు అందిస్తూ ఇటు రైతులకు, అటు దేశానికే సేవ చేస్తున్న నంద్యాల ఆర్ఎఆర్ఎస్ ను కక్షగట్టి శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలు రైతులకు దక్కకుండా చేసిన ఘనత ఎంపీ పోచాకే దక్కుతుందన్నారు. ఎంపీ పదవిని నీ సొంత ఆస్తులు పెంచుకునేందుకు ఉపయోగపడింది గాని నంద్యాల పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి పాటు పడలేదని ఆరోపించారు. రైతులను మోసం చేసినోడు ఎప్పటికి బాగుపడలేదని, దేశానికి అన్నం పెట్టె రైతుకడుపు పొట్టవద్దని బైరెడ్డి హితవు పలికారు. అధికార బలంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు గుణపాఠం చెబుతారని ఎంపీ పోచాను బైరెడ్డి హెచ్చరించారు.

సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా. శ్రీనివాసులు నామినేషన్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గం సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన సమాజ సేవకులు, బృందావనం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఈవనగండ్ల శ్రీనివాసులు గురువారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి మల్లికార్జున రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ్

వాది పార్టీ తరఫున తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగానని నా విజయానికి ప్రజలందరూ సహకరించాలని ఓటర్లను కోరారు.

నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి

విశాలాంధ్ర-మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లోని ఇండియన్ కాంగ్రెస్ కూటమి అభ్యర్థిగా కోసిగి మండలానికి చెందిన మురళీకృష్ణ దొర సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ లతో కలిసి గురువారం మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ ద్వారా అలాగే భాస్కర్ యాదవులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మంచి చేయడమే వారి జయము అని అన్నారు. మంచి చేయాలంటే కాంగ్రెస్ నుంచి మంచి జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ కూడా ఇండియన్ కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి బుట్టా ప్రతుల్

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం స్థానిక శ్రీరామ్ నగర్, చదువురామయ్య కాలనీ, కొండవీధి, ఎస్సీ కాలనీ, లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు.బుట్టా ప్రతుల్‌మాట్లాడుతూ జగ

నన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి, కోన సాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సూచించారు.అలాగే కర్నూలు పార్లమెంటు అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్ట రేణుక లను రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ప్రతి ఒక్కరితో వేయించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బందేనావాజ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, మండల వైసీపీ నాయకులు మురళీనాయుడు, చికెన్ రాజ, నద్దీముల్లా, రఫీక్,పద్మనాభం, నాగలదిన్నె ముహమ్మద్, గౌస్,కటికే మాబువలి,తిక్కయ స్వామి, గోవిందు,కామల్,షఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని నియోజకవర్గంలో 23 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-ఆదోని : కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారంతో నామినేషన్లు దాఖలు ప్రక్రియ ముగిసిందని ఆదోని ఎన్నికల అధికారి/ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. ఆదోని నియేజక వర్గంలో నామినేషన్ల గడువు వరకు 23 నామినేషన్ల దాఖలు వేయడం జరిగిందన్నారు. ఈ నెల 26 తేదిన స్కూటీని 27, 29 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రావుస్ విద్యార్థుల అద్భుత ఫలితాలు

విశాలాంధ్ర-నంద్యాల : గురువారం వెలువడిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో రావుస్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు తెలిపారు. బి. వేకంట కార్తికేయశర్మ 98.651 శాతం సాధించారని తెలిపారు. మొత్తం 29 మంది విద్యార్థులు అడ్వాన్స్ కు అర్హత సాధించారని తెలిపారు. గత 33 సవంత్సరములుగా రావుస్ కళాశాల నందు ఎంపీసీ జేఈఈ మెయిన్స్ బైపీసీ వారికి నీట్ కోచింగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టాప్ టెన్ లెక్చరర్ ల చేత కోచింగ్ ఇప్పిస్తున్నామని తెలిపారు. అందుకు ఫలితంగానే అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఒక కళాశాల జూనియర్ ఇంటర్ ఫలితాల నందు గాని, సినియర్ ఇంటర్ ఫలితాల నందు గాని జాతీయ స్థాయి పరీక్షలైన జేఈఈ మెయిన్స్, నీట్ ఫలితాల్లోనూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందంటే కలశాల యాజమాన్యము, విద్యర్తుల పట్ల ఎంత శ్రద్ధ తీసుకుంటుందో ఫలితాలను బట్టి అర్థం అవుతుందన్నారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను, అద్యాపకులను, తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ ఏఎంవి అప్పారావు అభినందించారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై నిఘా ఉంచాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రత్యేక పోలీసు పరిశీలన అధికారి హిమాన్సు శంకర్ త్రివేది, కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు అన్నారు. గురువారం ఆళ్లగడ్డ డి.ఎస్.పి కార్యాలయంలో బనగానపల్లె ఆళ్లగడ్డ నియోజకవర్గంకు చెందిన పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నిబంధనల ఉల్లంఘన పై నమోదు చేయబడిన కేసుల వివరాలు, సమస్యాత్మక గ్రామాలు, ఆగ్రామాలలో శాంతి భద్రతలకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి, ట్రబుల్ మాంగర్స్ వివరాలు, ఇప్పటివరకు చేసిన బైండోవర్ కేసుల వివరాలు గురించి వారు సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది. సమీక్ష అనంతరం ఆళ్లగడ్డ పట్టణంలోని సమస్యత్మక పోలింగ్ స్టేషన్లు వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మున్సిపాలిటీ కార్యాలయం మరియు స్ట్రాంగ్ రూములను వారు పరిశీలించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, ఆళ్లగడ్డ ఎస్డిపిఓ షేక్ షర్ఫుద్దీన్, సిఐలు రమేష్ బాబు,హనుమంతు నాయక్ తదితర సీఐ లు పాల్గొన్నారు.

గిత్త జయసూర్యను గెలిపించండి

విశాలాంధ్ర- మిడుతూరు: రాష్ట్రంలో నెలకొన్న అరాచక పాలనకు చమర గీతం పాడాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని సుంకేసుల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, అభ్యర్థి గిత్త జయసూర్య సమక్షంలో మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సుంకేసుల గ్రామ వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ రాంభూపాల్ రెడ్డి, పుట్టా వెంకట రమణయ్య, కుమ్మరి సుబ్బారావు, లేపాక్షి రెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కురువ కుళాయి, బోయ నాయుడు, పెద్దశ్రీనివాసులు, చిన్న శ్రీనివాసులు, కురువ బాబు, కుమార్, మాదిగ జక్కరయ్య, మాదిగ రాముడు, బాలు, స్వాములు, వులా రంగడు, బోయ స్వామన్న లు పార్టీలో చేరారు . మాండ్ర శివానందరెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.